www.netifocusnews.com

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

## తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 12, డిసెంబర్ 2025 పేజీలు:4

# వంగరలో భార్యాభర్తల డబుల్ విక్టరీ



**భీమదేవరపల్లి, (నేటి ఫోకస్ న్యూస్):**

మండలంలోని వంగర గ్రామంలో జరిగిన సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ఎన్నికల్లో భార్య–భర్తలిద్దరూ ఒకేసారి గెలవడం గ్రామంలో మిగతా 2లో..






# సదాశివపేటలో కొత్త సర్పంచులు వీరే..

- మండలంలో కాంగ్రెస్ పార్టీ జోరు

**(నేటి ఫోకస్‌న్యూస్), భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్-డిసెంబర్ 11:**

గ్రామపంచాయతీ తొలివిడత ఎన్నికల భాగంగా సదాశివపేట మండలంలో 30 గ్రామ పంచాయతీలలో పోలింగ్ ముగిసింది. మేలిగిరి పేట గ్రామపంచాయతీ ఏకగ్రీవం కాగా.. 29 గ్రాముల పంచాయతీలలో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించారు. 1గంట వరకు పోలింగ్ కేంద్రం క్యూ లైన్ లో ఉన్నవారికి ఓటు వేసేందుకు అనుమతి ఇచ్చారు. పోలింగ్ ముగియడంతో ఎన్నికల అధికారులు గెలిచిన అభ్యర్థులను ప్రకటించారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 16 మంది సర్పంచ్ అభ్యర్థులు గెలుపొందగా బీఆర్ఎస్ బలపరిచిన 8 అభ్యర్థులు, ఇతరులు 4 మంది ఎన్నికయ్యారు. మండలంలోని గ్రామపంచాయతిల సర్పంచులుగా గెలుపొందిన వారిలో పెద్దాపూర్ రంగం గానీ మనీ షా బాలరాజ్ గౌడ్, నాగ్సన్పల్లి రవికుమార్, నంది కంది స్రవంతి విజయభాస్కర్ రెడ్డి, గొల్లగూడెం, మునిగే సుజాత నవీన్, రేజింతల్ గడిల ఆశి రెడ్డి, కంబాలపల్లి ఇందూరి భారతమ్మ, తంగడపల్లి కింద శేఖర్, సూరారం ముగ్ధం పటేల్, ఆరూర్ నాయికోటి లావణ్య మధు, కోనాపూర్ అనిల్ రెడ్డి, నాగులపల్లి మిగతా 2లో..



# గౌను గుర్తుకు ఓటేసి గెలిపించండి

- కాంగ్రెస్ పార్టీ 2 వార్డు అభ్యర్థిగా బలపరిచిన అభ్యర్థి
- ఓరుగంటి ఉప్పలయ్య (రజక)

**(నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-డిసెంబర్ 11:**



మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలోని ఉప్పరగూడెం గ్రామానికి చెందిన ఓరుగంటి ఉప్పలయ్య గ్రామంలోని స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున రెండవ వార్డ్ నెంబర్ గా బరిలోకి నిలిచారు. అతను ఓటు హక్కు వచ్చిన కానుండి కాంగ్రెస్ పార్టీలోని కార్యకర్తగా ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాడు. ఇది గమనించిన కాంగ్రెస్ అధిష్టానం ఆయన సేవలు గుర్తించి రెండో వార్డ్ నెంబర్ గా బరిలోకి దింపింది. ఆయన ఎంతో కాలంగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున గౌను గుర్తుకు రెండవ వార్డ్ కేటాయించడం జరిగింది. ఆయన సేవలను గుర్తించిన అధిష్టానం పిలుపుమేరకు బరిలోకి దింపారు. దీంతో ఆయన కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరుతున్నారు. ఆయన గతంలో కాంగ్రెస్ పార్టీలో కృషి చేయడంతో పాటు ప్రస్తుతం రజక సంఘం గ్రామ అధ్యక్షునిగా కొనసాగుతున్నారు. రజక సంఘం అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు, నిస్వార్థంగా ఉంటూ ఆయన పార్టీ అభివృద్ధికి కృషి చేసినట్టుగానే గ్రామ అభివృద్ధికి కూడా తోడ్పాటు అందించారు. తనను గెలిపిస్తే గ్రామంలోని వార్డులోని మౌలిక వసతులు కల్పిస్తానని ప్రజలకు హామీ ఇస్తూ ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. కాబట్టి రెండవ వార్డు ప్రజలందరూ గౌను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు.

## ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాం 2

# కొంషట్‌పల్లి సర్పంచ్ అభ్యర్థిని ఆశీర్వదించండి

## అభివృద్ధి చేసి చూపిస్తా: మన్నే సుధాకర్



**(నేటి ఫోకస్‌న్యూస్), బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్-డిసెంబర్ 11:**

మర్పల్లి మండల పరిధిలోని కొంషట్‌పల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్న మన్నె సుధాకర్ కత్తెర గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు, రోజురోజుకు పెరుగుతున్న కారు జోరు మా గ్రామంలోని ప్రతి చెల్లి పెళ్లి కానుకగా 10, 116 కానుక పెద్దన్నయ్యగా ఇస్తానని సర్పంచ్ అభ్యర్థి మన్నె సుధాకర్ తెలిపారు, గ్రామంలో చనిపోయిన మిగతా 2లో..

# వంగరలో భార్యాభర్తల డబుల్ విక్టరీ

(మొదటి పేజీ తరువాయి)

చర్చనీయాంశంగా మారింది. మొదటి విడత సార్వత్రిక ఎన్నికల్లో ఎస్సీ మహిళ రిజర్వేషన్ వచ్చిన నేపథ్యంలో గజ్జల సృజన సర్పంచ్ పదవికి పోటీ చేసి 150 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. అదే సమయంలో ఆమె భర్త గజ్జల రమేష్ 12వ వార్డు సభ్యుడిగా గెలుపొందడం విశేషం. భార్య సర్పంచ్, భర్త వార్డు సభ్యుడిగా ఎన్నిక కావడం వంగర గ్రామంలో అరుదైన రాజకీయ సంఘటనగా నిలిచింది. గ్రామ అభివృద్ధికి ఇద్దరూ కలిసి పనిచేస్తారన్న నమ్మకం ప్రజల్లో నెలకొంది.



## జహీరాబాద్ నియోజకవర్గంలోని గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

(నేటి ఫోకస్‌న్యూస్), బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్-డిసెంబర్ 11:

జహీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా బిజెపి బలపరిచిన అభ్యర్థుల తరఫున ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్కూర్ రాజశేఖర్ రెడ్డి, సుభాష్ రెడ్డి, గొల్ల భాస్కర్, శ్రీనివాస్ గౌడ్, ఈ సందర్భంగా గోదావరి మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వంతోనే సాధ్యం. గ్రామాల్లో వీధి దీపాల నుంచి గ్రామపంచాయతీ బిల్డింగ్ వరకు అన్ని కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయి. ఎన్నికల్లో గ్రామాల్లో అభివృద్ధి కోసం బిజెపి బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సదాశివపేటలో కొత్త సర్పంచులు వీరే

(మొదటి పేజీ తరువాయి)



విజయలక్ష్మి శివానంద్ గౌడ్, అంకెనపల్లి లక్ష్మయ్య, చందాపూర్ పట్లోళ్ల మల్లికార్జున్, ఎల్లారం చాట్ల మల్లేశం, బొబ్బిలిగామ సవ్వ ఉమాదేవి మాణిక్‌రెడ్డి, మాలపాడు దేవుని సంతోష్‌కుమార్, ఏటిగడ్డ సంఘం హరిజన్ అమృతమ్మ, మద్దికుంట మెగావత్ దేవులా, పొట్టిపల్లి, రాములమ్మ లక్ష్మయ్య, కోల్కూర్ ముత్తంగి ఉమారాణి, మాచిరెడ్డిపల్లి కాలాలి మోహన్ గౌడ్, నిజాంపూర్ జోగ్రీగల తులసి సత్యనారాయణ, ముబారక్ పూర్ బి శంకరయ్య, ఇశ్రితాబాద్ బలరాం అనిత శ్రీనివాస్, ఎంకేపల్లి నాగరి గారి దుర్గయ్య, వెంకటాపూర్ ఒగ్గు శ్రీనివాస్ కొత్త సర్పంచులుగా ఎన్నికయ్యారు. ఆత్మకూర్ వెల్టూర్లో గ్రామాలలో లెక్కింపు కొనసాగుతుంది.



# కొంషట్‌పల్లి సర్పంచ్ అభ్యర్థిని ఆశీర్వదించండి

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబాలను పరామర్శించి ఆ కుటుంబానికి ఆర్థికంగా 5011 రూపాయలు సహాయం చేస్తానని తెలిపారు తాగునీరు, రోడ్లు పారిశుధ్యం వీధి దీపాలు డ్రైనేజీ సిసి రోడ్లుగ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో నా వంతు కృషి చేస్తానని సభముఖంగా గ్రామ ప్రజలకు తెలియపరుస్తా ఉన్నాను. అన్ని వర్గాల ప్రజలు మమేకమై భ్రమరతం పడుతూ ఆహ్వానిస్తున్నరని తెలిపారు. అదేవిధంగా ప్రజలు అందరూమమేకమై ప్రచార కార్యక్రమానికి ఉత్సాహం చూపుతున్నట్లు అన్ని వర్గాల వారూ బ్రహ్మరథం పడుతున్నట్లు తెలిపారు. గెలుపు పక్కగా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రజలు నేను చేసిన సేవ కార్యక్రమాలు గ్రామ ప్రజలు గుర్తించి నాకు ఒకసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాలో అభివృద్ధి పరుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దలు నాయబ్ గౌడ్ ప్రెసిడెంట్ వీరేశం గౌడ్ సర్పంచ్ అభ్యర్థి మన్నే సుధాకర్ సుధాకర్ గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు యువకులు మహిళా సోదరులు ప్రచార కార్యక్రమంలో భారీ ఎత్తున పాల్గొనాలని సర్పంచ్ అభ్యర్థిని మన్నే సుధాకర్, కత్తెర గుర్తుకు ఓటు వేసిభారీ మెజార్టీ గెలిపించాలని తెలిపారు.





# ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాం

పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-డిసెంబర్ 11

మండలంలోని ఉప్పరగూడెం గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దుంపల శ్రీదేవి అన్నారు. ఉప్పరగూడెం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు దుంపల శ్రీదేవి ని బలపరచడంతో గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.తనను గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు. గ్రామంలో ఎవరికి ఆపద వచ్చినా కష్టం వచ్చినా ఆదుకుంటానన్నారు. ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిల సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 95 ఏండ్ల వయసులో సర్పంచ్..

- మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి తండ్రి రామచంద్రారెడ్డి రికార్డు విజయం
- తెలుగు రాష్ట్రాల్లో ఇదే తొలిసారి

సూర్యాపేట, (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 11:

మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తండ్రి రామచంద్రారెడ్డి 95ఏండ్ల వయసులో సర్పంచుగా గెలిచి రికార్డు సృష్టించారు. ఎమ్మెల్యే సొంతూరు సూర్యాపేట జిల్లా నాగారం మండల కేంద్రంలో అతి ఎక్కువ వయసున్న వ్యక్తిగా రామచంద్రారెడ్డి బరిలో ఉండడం ద్వారా రాష్ట్రంలోనే సెన్సేషన్‌గా నిలవగా.. ఆయన గెలవడం రాజకీయ చరిత్రలోనే సంచలనాత్మకమైన సరికొత్త రికార్డు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు, ఒక ఎంపీ, ఎమ్మెల్యేలు పూర్తి స్థాయిలో దృష్టిపెట్టి జగదీశ్‌రెడ్డి తండ్రిని ఓడించేందుకు గ్రామంలో దాదాపు రూ.3కోట్లకు పైనే ఖర్చు చేశారని గ్రామస్తుల అంచనా. ఇంత జరుగుతున్నా జగదీశ్‌రెడ్డి మాత్రం కూల్‌గా ఉంటూ గ్రామానికి తన తండ్రి ఎనిమిది దశాబ్దాలుగా చేసిన సేవలు, చేపట్టిన పనులకుతోడు బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి తమ కుటుంబంపై సానుభూతి ఉంటుందని నమ్మారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్‌కు ఎదురు గాలి వీచినా మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధించిన జగదీశ్‌రెడ్డి ఎన్నికల కోసం గ్రామానికి వెళ్లకుండా కేవలం వ్యూహం రూపొందించి అమలు చేయించడంతోపాటు ఓ సర్పంచ్ అభ్యర్థి ఖర్చు చేయాల్సిన పరిమితిని కూడా దాటకుండా తండ్రిని గెలిపించుకొని సత్తాచాటారు.